# 62- వడ్డీ - దాని నుండి హెచ్చరిక

﴿اَلَّذِينَ يَاْكُلُونَ الرِّبَوا لاَ يَقُومُونَ اِلاَّ كَمَا يَقُومُ الَّذِي يَتَخَبَّطُهُ الشَّيْطَانُ مِنَ الْمَسِّ ذَلِكَ بِاَنَّهُمْ قَالُوْا اِنَّمَا الْبَيْعُ مِثْلَ الرِّبَوا وَ اَحَلَّ اللهُ الْبَيْعَ وَ حَرَّمَ الرِّبَوا فَمَنْ جَاءَهُ مَوْعِظَةٌ مِنْ رَّبِّهِ فَانْتَهى فَلَهُ مَا سَلَفَ وَاَمْرُهُ اِلَى اللهِ وَمَنْ عَادَ فَاُولَئِكَ اَصْحَابُ النَّارِ هُمْ فِيهَا خَالِدُون،يَمْحَقُ اللهُ الرِّبَوا وَيُرْبِى الصَّدَقَاتِ وَاللهُ لاَ يُحِبُّ كُلَّ كَفَّارٍ اَثِيمٍ﴾ البقرة ٢٧٥،٢٧٦

వడ్డీ తినేవారి స్థితి షైతాను సోకడం వల్ల ఉన్మాది అయిన వ్యక్తి స్థితి లాంటిది. ఈ స్థితికి వారు గురికావటానికి కారణం వారు 'వ్యాపారం కూడా వడ్డీ లాంటిదేగా' అని అనటమే. వాస్తవానికి అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మసమ్మతం చేశాడు. వడ్డీని నిషిద్ధం చేశాడు. కనుక తన ప్రభువు చేసిన ఈ హితబోధ అందే వ్యక్తి ముస్ముందు వడ్డీ తినటం త్యజిస్తే, అతను పూర్వం తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారం చివరకు అల్లాహ్ వద్దకే పోతుంది. ఈ ఆదేశం తర్వాత మళ్ళీ ఈ దుశ్చేష్టకు పాల్పడేవాడు నిశ్చయంగా

**నరకవాసి, అక్కడ అతడు శాశ్వతంగా ఉంటాడు. అల్లాహ్ వడ్డీని నశింపజేస్తాడు. దానధర్మాలను పెంచి అధికం చేస్తాడు. కృతఘ్నుడూ, దుష్టుడూ అయిన వ్యక్తిని అల్లాహ్ ప్రేమించదు. (2: బఖర: 275, 276).**

**﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللهَ وَذَرُوا مَا بَقِيَ مِنَ الرِّبوا إِنْ كُنْتُمْ مُؤْمِنِين فَإِنْ لَمْ تَفْعَلُوا فَأْذَنُوا بِحَرْبٍ مِنَ اللهِ وَرَسُولِهِ﴾** البقرة ٢٧٨،٢٧٩

**విశ్వసించిన ప్రజలారా! మీరు నిజంగా విశ్వాసులే అయితే అల్లాహ్కు భయపడండి. ఇంకా మీకు ప్రజల నుండి రావలసిన వడ్డీని విడచిపెట్టండి. కాని ఒకవేళ మీరు అలా చెయ్యకపోతే మీపై అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త తరఫు నుండి యుద్ధ ప్రకటన ఉంది అనే విషయాన్ని తెలుసుకోండి. (2: బఖరః 278,279).**

عن أبي هريرة ﵁ عن النبيﷺ قال: **(( اجتنبوا السبع الموبقات))**، قالوا: يا رسول الله وما هنّ؟ قال: **((الشرك بالله، والسحر، وقتل النفس التي حرّم الله إلاّ بالحق، وأكل الربا، وأكل مال اليتيم، والتولي يوم الزحف، وقذف المحصنات المؤمنات الغافلات))**

అబూ హురైర రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారుః ఒక సారి ప్రవక్త ﷺ అనుచరల్ని ఉద్దేశించి, "**మిమ్మల్ని సర్వ నాశనం చేసే పనులకు దూరంగా ఉండండ**"ని హెచ్చరించారు. 'ఆ పనులేమిటి పవక్తా? అని అడిగారు అనుచరులు. అప్పుడాయన ఇలా సెలవిచ్చారుః "(1) **అల్లాహ్ కు సాటి కల్పించడం. (2) చేతబడి. (3) ధర్మసమ్మతంగా తప్ప అల్లాహ్ హతమార్చకూడదని నిషేధించిన ప్రాణిని హతమార్చడం. (4) వడ్డీ సొమ్ము తినడం. (5) అనాధ సొమ్మును హరించి వేయడం. (6) ధర్మ యుద్ధంలో వెన్ను జూపి పారిపోవడం. (7) ఏ పాపమెరగని అమాయక ముస్లిం స్త్రీలపై అపనిందలు మోపడం**". (బుఖారి, ముస్లిం).

عن ابن مسعود ﵁ قال: **(لعن رسول الله ﷺ آكل الربا وموكله).**

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు కథనం: వడ్డీ సొమ్ము తినేవాడు, తినిపించువాడు ఇద్దరినీ ప్రవక్త ﷺ శపించారు. (ముస్లిం).

## విశేషాలుః

1- చాలా కఠినంగా వడ్డీ నిషేధించబడింది. అది వినాశానికి గురి చేసే మహా పాపాల్లో ఒకటి.

2- అది బర్కత్ (శుభము)ను హరింపజేస్తుంది. హరము సాధించి వడ్డీ తినేవారు అల్లాహ్, ఆయన ప్రవక్త ﷺ తో యుద్ధానికి సిద్ధమైన వారగుదురు.

3- వడ్డీ తినువారు ప్రవక్త ﷺ నోట శాపగ్రస్తులయ్యారు.